APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 02-03-2025 | సంపుటి : 15 | సంచిక : 221 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు

2లో



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సీఎం

2లో

## కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వీహెచ్ ఇంట్లో స్కెచ్?

- కాంగ్రెస్ తీరుపై మున్నూరుకాపులు గరంగరం
- సీనియర్ నేత వి.హనుమంతరావు నివాసంలో సమావేశం
- మంత్రివర్గంలో మున్నూరుకాపులకు ఒక్కరికి కూడా లేని ప్రాధాన్యత
- నామినేటెడ్ పోస్టుల్లోనూ అన్యాయం జరుగుతోందని ఆవేదన
- బీఆర్ఎస్, బీజేపీల్లో కాపులకు దక్కిన ప్రాధాన్యత కాంగ్రెస్‌లో కరువు
- కేసీఆర్ కూడా మున్నూరు కాపుల ప్రాధాన్యత గుర్తించి పదవులు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలుగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ కాంగ్రెస్ మంత్రివర్గంలో మున్నూరుకాపులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, పార్టీల్లోనూ ప్రాధాన్యత కూడా దక్కడం లేదని ఆ సామాజిక వర్గం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు నివాసంలో మున్నూరు కాపు సామాజిక వర్గం నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి కీలక నేతలు హాజ-రయ్యారు. మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యత దక్కడంలేదని పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశా-రు. కులగణనపై కృతజ్ఞత సభ పెడదామని కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు. కులగణన సరిగ్గా చేయలేదని పలువురు మున్నూరు కాపు సామాజిక వర్గం నేతలు వ్యాఖ్యానించారు. మన సామాజిక వర్గం సంఖ్యను తగ్గించారని పేర్కొన్నారు.మంత్రివర్గంలో మున్నూరు కాపులకు ప్రాధాన్యత లేకపోవడం ఇదే తొలిసారి అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లో కాపులకు దక్కిన ప్రాధాన్యత కాంగ్రెస్‌లో కరువైందని అన్నారు. మున్నూరు కాపులు మంత్రి వర్గంలో లేక పోవడం ఇదే మొదటి సారి. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ మున్నూరుకాపు నేతలకు కీలక పదవులుఇచ్చింది.అంతే విధేయత తో పనిచేశామని నేతలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కూడా మున్నూరు కాపులు అవసరాన్ని గుర్తించారు.రెండు సార్లు మంత్రి వర్గంలో తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలుగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించారని పేర్కొన్నారు. బీజేపీ కూడా మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నుండి దక్కినన్ని ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కాంగ్రెస్ నుండి రాలేదని,నామినేటెడ్ పోస్టుల్లో అన్యాయం జరుగుతోందని నేతలు పేర్కొన్నారు. మున్నూరు కాపులను అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయం

మిగతా 2వ పేజీలో...



## ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో రేవంత్ మార్క్

- తెలంగాణలో అయిదు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ!
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారుపైన కసరత్తు
- రేసులో రెడ్డి సామాజిక వర్గం నుంచి ముఖ్య నేతలు

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో అయిదు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ కానున్నాయి. ఇందులో నాలుగు కాంగ్రెస్ ఒక స్థానం బీఆర్ఎస్ కు దక్కనుంది. కాంగ్రెస్ కు మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కు గతంలో ఇచ్చిన హామీ మేరకు ఒక స్థానం కేటాయించాల్సి ఉంది. చాడా వెంకటరెడ్డికి ఈ స్థానం కేటాయించే అవకాశం కనిపిస్తోంది. మిగిలిన మూడు స్థానాల విషయం లో రేవంత్ వ్యూహాత్మక కసరత్తు చేస్తున్నారు.

2లో



## వారు చనిపోయినట్టే..

- ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది సజీవసమాధి
- భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి
- సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



**దోమలపెంట- నీలగిరివార్త :** ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆప రేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘట నపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా రని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్ర హం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రమా దంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా

మిగతా 2వ పేజీలో...



## రూ.2వేల నోట్లు ఇంకా ఉన్నయ్!

- ప్రజల వద్ద రూ.6400 కోట్ల విలువైన నోట్లు
- మరోమారు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అవకాశం

దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు తెలిపింది.

2లో

## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

- మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్- నీలగిరివార్త :** త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం

మిగతా 2వ పేజీలో...

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవ-సరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు.ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ

మిగతా 2వ పేజీలో...

## మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

**పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ**

**హైదరాబాద్- నీలగిరివార్త :** మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా

మిగతా 2వ పేజీలో...



## మల్టీప్లెక్స్‌లకు ఊరట

- 16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి..

మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్త-ర్వులను న్యాయస్థానం సవరించింది.

2లో

## తీన్మార్ మల్లన్నను వెళ్లగొట్టిన కాంగ్రెస్

- భారీ ఝలక్ ఇచ్చిన పార్టీ నాయకత్వం
- కులగణన కాగితాలు కాల్చివేయడం,
- పార్టీపై వివాదాస్పద వ్యాఖ్యలే కారణం
- పరువు తీసే పరుష పదజాల ప్రయోగం



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ జనగణన కార్యక్రమంను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వివాదస్పదంగా మాట్లాడారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ను ధిక్కరించే విధంగా, పార్టీ పరువును బజారున పడేసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. దీనిపై తెలంగాణ

మిగతా 2వ పేజీలో...

## రాష్ట్రం నెత్తిన పదిలక్షల కోట్ల అప్పు

- రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ
- అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాం
- జిడి నెల్లూరులో సిఎం చంద్రబాబు నాయుడు



**చిత్తూరు - నీలగిరివార్త :** : రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అడవి పందులు పొలాల్లో పడి ధ్వంసం చేసినట్లు రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ చేశారు. గడిచిన ఐదేళ్లు ప్రజలు అనేక బాధలు పడ్డారు.. మా ప్రభుత్వం అప్పు కోసం ప్రయత్నిస్తే.. ఏపీకి రుణాలు ఇచ్చే పరిస్థితి లేదంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. మేము ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తున్నాం.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం.. ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం.. ఈ ఏడాది రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఒక వైపు అప్పులకు వడ్డీ కడుతూనే.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగించా ల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. స్వ-యంగా పెన్షన్లను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా కల్లు గీత కార్మికునికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద ఎత-్తున పెన్షన్లు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం పెన్షన్లను రూ. 3 వేలు చేసింది.. మేము వచ్చి రాగానే పింఛన్లను రూ. 4 వేలకు పెంచామని సీఎం అన్నారు.లబ్దిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నా నన్నారు. గత ఐదేళ్లలో లేని

మిగతా 2వ పేజీలో...

## రేంవత్‌వి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
- అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
- సిఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త

ఆదివారం
02- 03- 2025

# మల్టీప్లెక్స్‌లకు ఊరట

**16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి.. తదుపరి విచారణ 17న**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమ-యాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మెంత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.



# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సిఎం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రూ.2వేల నోట్లు ఇంకా ఉన్నయ్!

- ప్రజల వద్ద రూ.6400 కోట్ల విలువైన నోట్లు
- మరోమారు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అవకాశం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించు కుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మా-త్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్ఐబీ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

# రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



ఇప్పటి వరకు జనాభా ప్రతిపాదన కాకుండా ఎస్సీలో మాలలే ఎక్కువ రిజర్వేషన్ ఫలాలు అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులా లను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను వెళ్లగొట్టిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ పీసీసీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 12 లోపు వివరణ ఇవ్వాలని చెప్పింది. కానీ ఆయన దీనిపై స్పందించలేదు. ఈ క్రమంలో తాజాగా టీపీసీసీ డిసిప్లి నరీ కమిటీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఊహించని బిగ్ షాక్ ఇచ్చింది. గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను సీరియస్ గా పరిగణించి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టీపీసీసీ ఆదేశాలు జారీ చేసింది. కులగణనపై వ్యాఖ్యలు చేయడం, కులగణను కాగితాలను కాల్చివేయడం, ఒక వర్గంపై వివాదాస్పంగా మాట్లాడటంపై కాంగ్రెస్ సీరియస్ అయ్యింది. దీనిపై కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో రేవంత్ మార్క్

- తెలంగాణలో అయిదు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ!
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారుపైన కసరత్తు
- రేసులో రెడ్డి సామాజిక వర్గం నుంచి ముఖ్య నేతలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



తెలంగాణలో అయిదు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ కానున్నాయి. ఇందులో నాలుగు కాంగ్రెస్ ఒక స్థానం బీఆర్ఎస్ కు దక్కనుంది. కాంగ్రెస్ కు మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కు గతంలో ఇచ్చిన హామీ మేరకు ఒక స్థానం కేటాయించాల్సి ఉంది. చాడా వెంకటరెడ్డికి ఈ స్థానం కేటాయించే అవకాశం కనిపిస్తోంది. మిగిలిన మూడు స్థానాల విషయం లో రేవంత్ వ్యూహాత్మక కసరత్తు చేస్తున్నారు. కొత్త అభ్యర్థుల ఎంపిక పైన హైకమాండ్ తో చర్చలు సాగుతున్నాయి. ప్రాంతీయ సామాజిక సమీకరణాల ఆధారంగా రేవంత్ లిస్టు సిద్ధమైంది.

**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు పైన రేవంత్ కసరత్తు**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు పైన రేవంత్ ఫోకస్ చేసారు. ఇప్పటికే అవకాశం ఎవరి కి ఇవ్వాలనే అంశం పైన చర్చలు జరిగాయి. నాలుగు సీట్లు కాంగ్రెస్ కు దక్కనున్నాయి. సీపీఐకు ఒక ఎమ్మెల్సీ సీటు ఖాయమైంది. సామాజిక సమీకరణాల ఆధారంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి నట్లు తెలుస్తోంది. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో అద్దంకి దయాకర్ మాల సామాజిక వర్గ నేతకు మొదటి ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తున్నారు. రేవంత్ సలహాదారు గా ఉన్న వేం నరేందర్ రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. అయితే, సామాజిక సమీకరణాల ఆధారంగా ఇప్పుడు అవకాశం దక్కకుంటే రాజ్యసభకు పంపే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

**రేసులో రెడ్డి సామాజిక వర్గం నేతలు**

రెడ్డి సామాజిక వర్గం నుంచి జగ్గారెడ్డి, హరి వర్ధన్ రెడ్డి, సామా రామ్మోహన్ రెడ్డి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంబీసీల నుంచి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి వివాదం నడుస్తున్న నేపథ్ యంలో మాదిగ సామాజిక వర్గానికి సీటు కేటాయించాలన్న అభిప్రాయాన్ని మరి కొందరు పార్టీ ముఖ్యులు తెరపైకి తెచ్చారు. మాదిగ సామాజిక వర్గం నుంచి ప్రధానంగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ రేసులో తొలి వరుసలో ఉన్నారు. ఇక మహిళా కోటాలో పారిజాత నర్సింహారెడ్డి, బాణోతు విజయాబాయి రేసులో ఉన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ నూతన ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు.

# వెలుగొండ..రాజకీయ వ్యాపారం..?

- నల్లమల జలాశయం "వెలుగొండ " పై కన్నెర..?
- 2006లో వెలుగొండకు చంద్రబాబు శంకుస్థాపన చేసిన వైనం..!
- రాజశేఖరరెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని 6యేళ్ళలో 50% పూర్తిచేశారు..!
- వెలుగొండ'కు పూల సుబ్బయ్య పేరును వైయస్సార్ పెట్టారు..?
- మార్చి 6,2024న జగన్ మోహన్ రెడ్డి " వెలుగొండ"ను రాష్ట్రానికి అంకితం చేశారు..!
- ప్రాజెక్టు పనులు ప్రస్తుతం జరుగుతున్న తీరుచూస్తే ఆంధ్రులు సిగ్గుపడుతున్నారు..!
- కనీసం 2029 నాటికి కూడా పూర్తయ్యే సూచనలు కరువాయే..
- ప్రతిపక్షాల గొంతు మూగబోయిందా.. పౌరుషం చచ్చిపోయిందా..?

**బ్యూరో ఇంచార్జీ**
**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త :**




ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత మెట్ట ప్రాంతాలలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు,15.25 లక్షల జనాభాకు తాగు నీరు అందించే లక్ష్యంతో పూలా సుబ్బయ్య వెలి గొండ ప్రాజెక్టు లక్ష్యం మొదలైన ప్రాజెక్టు.. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నల్లమల అడవులలో ఉన్న కొండల వరుసను వెలుగొండలు అంటారు.ఈ కొండలు వైఎస్ఆర్ జిల్లా, నెల్లూరుజిల్లా, చిత్తూరుజిల్లా, ప్రకాశంజిల్లా, కర్నూలు జిల్లాలలో వ్యాపించి ఉన్నాయి.ఈ కొండల మధ్య ఖాళీలలో ఆనకట్టల నిర్మాణం చేసే ప్రాజెక్ట్ ను వెలిగొండ ప్రాజెక్టు అని తొలుత పిలిచారు.ప్రకాశంజిల్లాలో కరవు ప్రాంతాలకు సాగు,తాగు నీరు,నెల్లూరు జిల్లాలో బాగా వెనకపడ్డ ఉదయగిరి ప్రాంతం, కడపజిల్లా బద్వేల్ ప్రాంతంలోని మొత్తం 30 మండలాలలోని 15 లక్షల మందికి తాగునీరు, మొత్తం4,59,000 ఎకరాలకు సాగు నీరు ఇచ్చే ఉద్దేశంతో శ్రీశైలం డ్యాం వెనక వైపు నుంచి కృష్ణా నీటిని ఇవ్వటానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడింది.కృష్ణానదిలో 43.5హొటి.ఎం.సి.వరద నీటిని కొల్లంవాగు సమీపంలోనిహొశ్రీశైలం రిజర్వాయర్ నుండి తరలించి నల్లమలసాగర్ రిజర్వాయర్లో నిల్వ చేయాలని ప్రతిపాదించారు.ఈ ప్రాజెక్టుకు "పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు" అని నామకరణం చేసారు.మార్కాపురానికి 25 కి.మీ దూరంలో వెలిగొండ అనే కొండగుహలో వెలిసిన "వేంకటేశ్వర స్వామి"ని వెలిగొండస్వామి అని అంటారు. మార్కాపురం,యర్రగొండపాలెంల నుంచి పలుసార్లు శాసనసభ్యునిగా గెలిచిన పూల సుబ్బయ్య, ప్రకాశం జిల్లాతో పాటు మరికొన్ని జిల్లా ప్రాంతాలకు సాగు నీరు, త్రాగునీరు అందించడానికి పోరాటం చేసాడు. అతని పేరు మీద ఈ ప్రాజెక్టుకు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అనే పేరు కూడా పెట్టడం జరిగింది. నేటికీ వెలుగొండ ప్రాజెక్టు రిజర్వాయర్ ఏర్పాటుకు సంబంధించి గొట్టిపడియ,సుంకేశుల,కాకర్ల డ్యామ్ నిర్మాణాలు పూర్తయ్యాయి.వాటి నుంచి పొలాలకు నీరు అందించే ప్రధాన కాలువలు కొంతమేర తవ్వారు.టెన్నెల్ పనులు జాప్యం నేప థ్యంలో అయా కాలువలు తవ్వకాలు, వాటిలో చేపట్టా ల్సిన నిర్మాణాల పనులు గురించి పట్టించు కోవడం లేదు.వెరసి ప్రాజెక్టు పనులు ప్రస్తుతం జరుగుతున్న తీరుచూస్తే వెలిగొండ 2025 డిసెంబరుకు కాదు కదా కనీసం 2029 అసెంబ్లీ ఎన్నికల లోపు కూడా పూర్తయ్యే సూచనలు కనిపించడం లేదన్న వాదన వినిపిస్తోంది.

# త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

**మొదటిపేజీ తరువాయి..**

గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమీషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**మొదటిపేజీ తరువాయి..**

ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# కొత్త పథకాలకు శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి..**

మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మ-రణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వీహెచ్ ఇంట్లో స్కెచ్?

**మొదటిపేజీ తరువాయి..**

నేతలు వ్యక్తం చేశారు. డి.శ్రీనివాస్, కేకే, వీహెచ్, పొన్నాలకు దక్కిన స్థాయి నేడు కాంగ్రెస్‌లో లేదని అసంతృప్తిగాఉన్నారు. ఓ సామాజిక వర్గం తమ మీద కుట్రలే కాదు. దాడి చేసినంత పని చేస్తోందన్నారు. మన ప్రాధాన్యత తగ్గిస్తే మనం కూడా తగ్గించడం అనివార్యమన్నారు నేతలు.మరోవైపు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ అంశం పై కూడా చర్చ జరిగింది. ఎమ్మెల్సీ మల్లన్న ఎత్తుకున్న నినాదం కరక్టే కానీ పార్టీ లైన్‌కు కట్టుబడి ఉండాలన్నారు.. ఒక బీసీ నేతపైనే కాదు. పార్టీ లైన్ దాటిన ఇతర నేతలపై కూడా ఇదే రకమైన చర్యలు ఉండాలని నేతలు అభిప్రాయ పడ్డారు. కృతజ్ఞత సభకు బదులు మున్నూరు కాపుల భారీ బహిరంగ సభ నిర్వహించాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

# వారు చనిపోయినట్టే..

**మొదటిపేజీ తరువాయి..**

నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వ కాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యా హ్ననికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గరకు ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు చేరుకున్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ శ్రీధర్ చారితో పాటు ఇద్దరు ఫ్యాకల్టీ, ఇద్దరు పీజీ వైద్యులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇదిలా ఉంటే టెన్నల్ దగ్గర ఇప్పటికే మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మృతదేహాలను గుర్తించి అధికారులు బంధువులకు అప్పగించనున్నారు. మరోవైపు ప్రమాద స్థలం వరకు లోకో ట్రాక్‌ను జైపీ కంపెనీ సిద్ధం చేస్తోంది. ప్రమాదం జరిగిన స్థలంలో 200 మీటర్ల పొడవు, 9.2 మీటర్ల ఎత్తులో బురద, మట్టి, రాళ్లు ఉన్నాయి. ఇక్కడే టీబీఎం సగ భాగం కూరుకుపోయింది. మట్టిని బయటకు తరలించేందుకు మ్యానువల్‌గా సాధ్యం కాకపోవడంతో లోకోను అక్కడి వరకు తెచ్చే ప్రయత్నం చేస్తు?న్నారు. కన్వేయర్ బెల్టు కూడా అందుబాటులోకి వచ్చింది. 12వ కిలోమీటర్ నుంచి 13.5 కిలోమీటర్ల వరకు పేరుకుపోయిన మీటరున్నర మట్టిని రెస్క్యూ టీమ్స్ ఎత్తి పోస్తున్నాయి. లోకోను 13.5 కిలోమీటరు వరకు తీసుకొచ్చి మట్టిని బయటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కొన్నిరోజుల క్రితం ఈ టన్నెల్లో నిర్మాణ పనులు జరుగుతుండగా అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది. 8 మంది లోపల చిక్కుకుపోయారు. ఈ సంఘటన ఎనిమిదో రోజుకు చేరుకుంది. కానీ ఇంకా పూర్తి స్థాయిలో రెస్క్యూ పూర్తవ్వలేదు. పనులు పూర్తి చేసేందుకు రెస్క్యూ బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. ప్రస్తుతం మట్టి తొలగింపు ప్రక్రియ తుదిదశకు చేరుకుంది.

# రాష్ట్రం నెత్తిన పదిలక్షల కోట్ల అప్పు

**మొదటిపేజీ తరువాయి..**

సంతోషం ప్రజల్లో కనపడుతోంది. నెలకు 8 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. తలసేమియా, డయాలసిస్ రోగులకు నెలకు 10 వేలు ఇస్తున్నాం. నెలకు 2800 కోట్లు, ఏడాదికి 33 వేల కోట్లు ఇస్తున్నాం. జీడీ నెల్లూరులో తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిన ఇద్దరు ఆడ పిల్లలను ఆదుకొనేందుకు చర్యలు తీసుకున్నాము. పిల్లల అమ్మమ్మకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆదేశించానని అన్నారు. చిన్న పిల్లల పేరుతో 2 లక్ష ల ఫిక్స్ డిపాడిజిట్ చేస్తామని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వాన్ని మీ అర చేతిలోకి తెచ్చామని సీఎం అన్నారు. 9371 కోట్లు ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నాలుగు నెలల్లో 20 వేల కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు చేశామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో ఉద్యోగుల రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చామన్నారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం. పోలవరం నిర్మాణాలను వేగవంతం చేశాం. రైతులకు రాయితీతో సౌర విద్యుత్ ఉత్పత్తి కి అవకాశం కల్పిస్తాం. కుసుం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్య ఘర్ పథకంతో ఉచితంగా కరెంట్ వచ్చే అవకాశం ఉంటుంది. సాంకేతికను ప్రజలు అలవర్చుకోవాలి. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు నేనే పెట్టాను అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మగవాళ్ళు తాగేసి అప్పుడప్పుడూ బాధ్యత మరచినా? మహిళలు కుటుంబ బాధ్యతను తీసుకొంటున్నారని తెలిపారు. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా గత వైకాపా పాలనలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది. ఆ దారుణాలను ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు' అని తెలిపారు.'ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కన్పిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటికెళ్లి పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం. కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. తీవ్ర వ్యాధులతో కదల్లేని వారికి రూ.15వేలు ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస-న్నాం. సంపద ఎలా సృష్టించాలి అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం. కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది. రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు వేస్తున్నాం. ప్రజలు మెచ్చుకునేలా మెరుగైన పరిపాలన అందిస్తాం అని వివరించారు. జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం. అవసరమైన చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. మీ భూముల పత్రాలపై రాజముద్ర ఉండాలని కానీ.. నేతల ఫొటోలు కాదు. 'తల్లికి వందనం' పేరుతో ఒక్కొక్కరికీ రూ.15వేలు అందజేస్తాం. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అందిస్తాం. మే నెలలో ఆ నిధుల విడుదల చేస్తాం. త్వరలోనే రైతులకు, మత్స్యకారులకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేస్తాం. ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తాం.. లేకుంటే మాయమాటలు చెప్పను' అని సీఎం అన్నారు.

# రేంవత్‌వి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి..**

మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మా-ర్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తివేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్తుందా అని అన్నారు. నియోజక వర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## ముత్తాయి కోట సిద్ది రామేశ్వర ఆలయంలో కుంకుమార్చన, శివపార్వతుల కళ్యాణోత్సవం




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 29:
మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం ముత్తాయికోట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో శనివారం రోజు శివపార్వతుల కళ్యాణోత్సవం సందర్భంగా కుంకుమార్చనలు, అభిషేకాలు,హారతులు, అన్నదాన కార్యక్రమాలతో ఆలయానికి వచ్చిన భక్తులకు కోనేటిలో స్నానాలు చేసి శివ స్మరణ స్మరించారని దేవస్థానం ఆలయ అధ్యక్షులు పార్థిగల కిష్టయ్య,ఆర్గనైజర్ అల్లం ప్రభాకర్ తెలిపారు.అలాగే హవేలి ఘనపూర్ మండలం బీజెపి సీనియర్ నాయకుడు శ్రీ పాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఎల్లదాస్ మహారాజ్ గారు 500 సంవత్సరాల క్రితం ఇట్టి ఆలయాన్ని నిర్మించారని వారు కొనియాడారు.అలాగే ఈ ఆలయ నిర్మాణానికి తొడుపునూరి కృష్ణయ్య, సరాఫ్ చంద్రన్న,అల్లం లక్ష్మీనారాయణ,నిజామాబాద్ గౌడ్స్ గార్లతో ఈ గ్రామంలో సిద్ది రామేశ్వర స్వామి పేరుతో శివపార్వతుల ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయానికి ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా బల్ల ఊరేగింపుతో మొదలుకొని శివపార్వతుల కల్యాణోత్సవంను శ్రీ మాధవానంద ట్రస్ట్ నుండి జరుపుతున్నామని ప్రసాద్ పంతులు తెలిపారు.ఇట్టి ఆలయానికి ప్రధాన అర్చకులు గోవింద్ మహారాజ్,ప్రతి సోమవారం భక్తుల నిమిత్తం అర్చనలు,అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు చేస్తారని సీనియర్ బిజెపి నాయకులు శ్రీ పాల్,శ్రీనివాస్, తోపాటు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తవారింటి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువతి..



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రూరల్ మండలం అచ్చనపల్లి గ్రామానికి చెందినటువంటి కొక్కుల దేవరాజం అనునతడు తన కూతురిని 2021లో వేములవాడ టౌనుకు చెందిన మ్యాన శివుడు అను అతనికి ఇచ్చి పెళ్లి చేశాడు పెళ్లి అయిన తర్వాత ఆమె భర్త అత్త విజయ ఆడబిడ్డ లావణ్య ఆడబిడ్డ భర్త రఘు అనువారు పల్లవిని అదనపు కట్నం తీసుకురమ్మని వేధించసాగారు వారి వేధింపులు భరించలేక పల్లవి వేములవాడ శివారులో గల ఒక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది పల్లవి తండ్రి అయినటు వంటి కొక్కుల దేవరాజ%శీ% ద్వారా ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.

## బీసీ సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశం విజయవంతం చేయండి

**పోలాస నరేందర్ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికార సంఘం అధ్యక్షులు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ లో మార్చి 2వ తేదీ ఆదివారం జరిగే బిసి సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికార సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం డిజిటల్ ప్రకటనను విడుదల చేశారు రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశం వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల కు చెందిన కార్యాలయంలో ఆదివారం ఉదయం 10.30 కు సమావేశం నిర్వహించబడనని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడు కొండా దేవయ్య హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలపై చర్చలు జరుగుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా లోని జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## అన్నదాతలకు అండగా ఉంటాం రైతుల పక్షాన పోరాటం చేస్తాం

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మల్కపేట కాల్వ పరివాహక రైతులు కాల్వ నీళ్ల కోసం చేసే పోరాటానికి మద్దతు ఉంటమాని అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు శుక్రవారం దేవుని గుట్ట తండా లో ఎండిపోయిన పంట కాలువ పంట పొలాలను మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గత 15 రోజులుగా భూగర్భ జలాలు అడుగంటి బోరు బావుల్లో నీల్లు లేక అరిగోస పడుతున్నారని తెలిపారు. ఎండుతున్న వరిపోలాన్ని చూడలేక పశువులను మేతకు వదులుతున్న దుస్థితి నెలకొన్నదని అన్నారు వెంటనే మిడ్ మనేర్ నీటిని మల్కపేటకు పంపింగ్ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ అందే సుభాష్ కొండ రమేష్ గౌడ్ నాయకులు నమిలికొండ శ్రీనివాస్ గూగులోత్ పెంటయ్య అజ్మీర రాజు నాయక్ అజ్మీర తిరుపతి నాయక్ భూక్య ప్రభు ధరావత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## ముస్లిం పెద్దలు మరియు మసీద్ కమిటి సభ్యులతో పీస్ కమిటీ సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



**పట్టణ సీఐ వీరప్రసాద్**

రంజాన్ పండుగ సందర్బంగా వేములవాడ టౌన్ పరిధిలోని ముస్లిం పెద్దలు మరియు మసీద్ కమిటి సభ్యులతో పీస్ కమిటీ సమావేశం పోలీస్ స్టేషన్లో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ నిర్వహించటం జరిగింది అక్రమ్ పాషా ముస్లిం పెద్దలు మరియు మసీద్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయం అంటే అధికారం చెలాయించడం కాదు అభివృద్ధి చేయడం అది బిజెపికి సాధ్యం

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల నెరవేర్చిన ప్రధానమంత్రి**
**మామునూరు ఎయిర్ పోర్ట్కు కేంద్రం గ్రీన్ సిగ్నల్**
**నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**
**బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి వరంగల్ ప్రాంత ప్రజల దశబ్దాల కళ నెరవేరిన రోజు అని వరంగల్ ప్రాంత ప్రజలే కాకుండా వరంగల్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల ప్రజలు దేశ ప్రధానికి రుణపడి ఉంటారని ఈ యొక్క విమానాశ్రయం కోసం కృషి చేసిన భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి మరియు కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని మరొకసారి రుజువైందని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య ముష్కె వెంకటేశ్ యాదవ్ చీదురాల వెంకటేష్ పెరుగు మధు వంగ రమేష్ కోడం రమేష్ విద్యాసాగర్ సుకినే సుధాకర్ సింగనబోయిన రాజు అంబీరు శ్రీనివాస్ కోమ్మిడి లచ్చిరెడ్డి పాడ్రాలా రాజయ్య ఎడ్ల రగోతం రెడ్డి అల్లి కుమార్ ఎర్రగోళ్ల రాజు బొక్కలపాటి కుమారస్వామి చిర్ల వంచ అనిల్ శుభవర్ధన్ ఉడుత సూర్యనారాయణ సల్పాల కిరణ్ దాసరి తేజ మంతుర్తి తిరుపతి యాదవ్ మాజీ సర్పంచులు కొమ్మిడి నిరంజన్ రెడ్డి. అంబాల ప్రతాప్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ దేవతలకు ప్రతి ఇంటింటా బోనాలతో అమ్మవార్లకు మొక్కులు

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి:



మెదక్ పట్టణంలోని 1వ వార్డు ఔరంగాబాద్ లోని శ్రీ నల్ల పోచమ్మ,దుర్గమ్మ ,మల్లన్న స్వామి, గ్రామ దేవతలకు ఘనంగా ప్రతి ఇంటింటా ఆడపడుచులంతా గ్రామదేవతల ఆశీస్సులతో ఆలయాలకు శుక్రవారం రోజు బోనాల ఊరేగింపు, దీపాలతో సహా శివసత్తుల నృత్యాలు, పోతరాజుల ఆటపాటలు, డప్పు చప్పుల్లతో,బ్యాండు వాయి ద్యాలతో మెదక్ పట్టణంలోని 1వ వార్డులోనీ గ్రామదేవతల ఆలయాలకు అంగరంగ వైభవంగా తలపై బోనాలు ఎత్తుకొని మొక్కుల కార్యక్రమాలను ఘనంగా జరిపారు.ఈ బోనాల కార్యక్రమంలో ఔరంగాబాద్ లోని ఒకటో వార్డు నాయకులు బుడ్డ మాణిక్యం,1వార్డు అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో బోనాల ఊరేగింపు మ్రోక్కులతో సహా మెదక్ పట్టణ భక్తులు ప్రజలు చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల ప్రజలు మహిళలు గ్రామ దేవతలకు ప్రతి ఏటా ఇలాంటి పండుగను ఘనంగా జరుపుకుంటూ భక్తులు మ్రొక్కిన కోరికలను కొంగుబంగారంగా ఆశీర్వదించి కోరిన కోరికలను నెరవేరుస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం ఈ సంబరాలను ఘనంగా జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో బుడ్డ డాక్టర్ కృష్ణ, చిన్న శ్రీశైలం,గణేష్, మాజీ సర్పంచ్ రాజయ్య, పెంటయ్య, నారాయణ, పెద్ద శ్రీశైలం,కిషన్,ప్రభాకర్,డీలర్ వెంకటేశం,కానిస్టేబుల్ శ్రీను, లిఫ్టు మెకానిక్ రాజు,కృష్ణ తోపాటు గ్రామ ప్రజలు, మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**-నందులాల్ సేవలు మరువలేనివి**
**-సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ సుజీత్ కుమార్**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
పోస్ట్ మాస్టర్ నందులాల్ సేవలు మరువలేనివని కామారెడ్డి పోస్టల్ డిపార్ట్మెంట్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ అధికారి సుజీత్ కుమార్ అన్నారు.ఆయన శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఉద్యోగి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.కామారెడ్డి పట్టణ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన నందులాల్ విది నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ప్రతి ఉద్యోగికి మనసు నొప్పివ్వకుండ ఉండేవాడాన్నారు. సమయ పాలనలో ముందుండే వాడని ఉదయం 8 గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 8,9 గంటలకు అతని పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లె వాడని ఆయన సేవలను కొనియాడారు.ప్రతి ఉద్యోగి అతనిని అదర్శంగ తీసుకోవాలన్నారు.31 సంవత్సరాలు సుదీర్ఘకాలం పోస్టల్ డిపార్ట్ మెంట్ వివిధ హెూదాల్లో విధులు నిర్వహించి సేవలందించిన నందులాల్ ను ఆయన అభినందించారు. విదినిర్వంలో నందులాల్కు సహకరించిన అతని బాగస్వామి సరళకు అతనికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాస్టర్ దేవిసింగ్, ఎస్పియంలు రాజేందర్ రెడ్డి, ఉపేందర్,డివోవిఎ సురేష్, రాజు, ట్రెజరర్ రాజేందర్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్లు బలరాజ్ గౌడ్, జీలాని,అతని కుటుంబ సభ్యులు సెంట్రల్ ఎక్సైజ్ రిటైర్డ్, సిఐ ఏ రాజన్న,రిటైర్డ్ అసిస్టెంట్ ఆడిట్ అధికారి శారద,రిటైర్డ్ ఏచ్ఎం రాజయ్య,రిటైర్డ్ వ్యవసాయ అధికారి శకుంతల,రిటైర్డ్ రైల్వే టీఎక్సఆర్ రామచందర్,పోస్టల్ ఉద్యోగి సూర్యనారాయణ,కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

## 25వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

**అనీమియాగ్రస్తునికి ఓ నెగిటివ్ రక్తం అందజేత**
**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు (78) ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.
ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది,డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్రమేనని,ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ,ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్ , రిమాండ్కు తరలింపు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
బిచ్కుంద బస్ స్టాప్ నుండి వరుసగా మహిళ మెడలో నుంచి బంగారు గుండ్లు దొంగతనం చేస్తున్న మహిళను శనివారం ఉదయం బిచ్కుంద బస్ స్టాప్ నందు పట్టుకోవడం జరిగింది ఆమె పేరు శాంతాబాయి మధుకర్ కాంబ్లే నివాసం కమల్ నగర్ తాలూకా ఔరద్ కర్ణాటక స్టేట్ అను ఆమె బిచ్కుంద బస్ స్టాప్ కు వచ్చి రద్దీగా ఉన్న బస్సు వద్దకు వెళ్లి ప్యాసింజర్లతో కలిసి ఎక్కుతున్నట్టుగా బస్సు ఎక్కుతూ మహిళ మెడలో ఉన్న బంగారు గుండ్లను తెంచుకొని ఆ బస్సు ఎక్కకుండా తిరిగి అక్కడి నుంచి ఆటో స్టాండ్ కి వెళ్లి ఆటో ఎక్కి జుక్కల్ చౌరస్తా నుండి ఆనేగావ్ మీదుగా కమల్ నగర్ కు చేరుకునేది బిచ్కుంద బస్ స్టాప్ నుండి ఇప్పటివరకు వరుసగా గోడమీది సాయవ్వ, గాండ్ల సాయవ్వ, దోమటి శకుంతల, సాయవ్వ, గల నాలుగు కేసులలో మొత్తం 5 తులాలు బంగారు గుండ్లను వారి మెడలో నుండి తెంపుకొని దొంగలించినది ఇట్టి మహిళలు పట్టుకుని నాలుగు కేసులలో దొంగలించిన 5 తులాల బంగారు నగలను తిరిగి పంచుల సమక్షంలో కమల బాయి వద్దనుండి స్వాధీనం చేసుకొని నది మరియు కమలా బాయి అనే మహిళను జ్యుడిషరీ రిమాండ్కు పంపడం అయినది అని బిచ్కుంద సీఐ గారు తెలపనైనది . దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నదీమ్ ను జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి అభినందించారు.

## ఫోను పడగొట్టుకున్న బాధితులకు విచారణ చేపట్టి ఫోను అందించిన ఎస్సై



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ సమీప గ్రామం సోమార్పేట్ కి చెందిన పాలకుంట లక్ష్మణ్ జనవరి రెండున ఫోన్ పొడగట్టుకోవడం జరిగింది. బాధితులకు ఈరోజు ఫోన్ అందజేయడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టల పంపిణీ కార్యక్రమం

**వలపి శెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా.**

నీలగిరి వార్తా జిల్లా ప్రతినిధి సుందర్:-



కామారెడ్డి పట్టణంలో దేవునిపల్లికి చెందిన లింగాల నందిని( సన్నాఫ్ )శ్రీనివాస్ గౌడ్కి అయిత లలిత బాల చంద్రంకు పుస్తె మట్టెలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము వివేకానంద కాలనీ అధ్యక్షులు మరియు కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలభైరవ స్వామి వైశ్య సత్రం వైస్ చైర్మన్ వలపిశెట్టి లక్ష్మి రాజం , లింగాల రాజ గౌడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడాన్ని ఖండించిన కొండ దేవయ్య



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మున్నూరు కాపులను కాంగ్రెస్ ప్రభుత్వం తొక్కేసే ప్రయత్నం చేస్తుందని కాపులపై కక్షపూరితంగా వ్యవహరించడాన్నీ మానుకోవాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడాన్ని ఖండిం చారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డిల కంటే ఎక్కువ బీసీలు ఉన్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మల్లన్న పై కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు.

## మసీద్ పెద్దలతో శాంతి సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో రానున్న రంజాన్ పండుగ సందర్భంగా, కామారెడ్డి పట్టణానికి సంబంధించిన వివిధ మజీద్ కమిటీ ల పెద్దలను పోలీస్ స్టేషన్కు పిలిచి, వారితో గౌరవ ఏఎస్పి కామారెడ్డి చైతన్య రెడ్డి మేడం ఆధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రానున్న రంజాన్ పండుగ సందర్భంగా పోలీసుల తరఫునుంచి పూర్తి సహకారం ముస్లిం సోదరులకు ఉంటుందని, అంతేగాక ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలని ఏఎస్పీ గారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది మరియు వివిధ మజీద్ కమిటీల పెద్దలు పాల్గొనడం జరిగింది..

## ట్రాన్స్ఫార్మర్ దొంగల అరెస్ట్

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : మార్చి 1:



పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి గ్రామ శివారులో ట్రాన్స్ఫార్మర్ పగులగొట్టి కాపర్ వైర్ దొంగిలించిన నేరస్థులను అంతర్గాం పోలీసులు అరెస్ట్ చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ బి. వెంకట స్వామి నేతృత్వంలో జరిగిన దర్యాప్తులో, మంథని, ఎన్టిపిసి,బసంత్ నగర్,వెల్గటూర్, గొల్లపల్లి, ధర్మపురి ప్రాంతాల్లో 14 కేసుల్లో నిందితులుగా ఉన్న చింతల చంద్రమౌళి, వానరాసి లక్ష్మణ్, చింతల శ్రీనివాస్, వారణాసి వంశీలను బ్రాహ్మణపల్లి వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు 45 కిలోల కాపర్ వైర్ స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్కు తరలించారు. దొంగిలించిన కాపర్ను స్క్రాప్ వ్యాపారి వంశీకి విక్రయించి ,డబ్బును జల్సాలకు ఉపయోగించేవారని పోలీసులు వెల్లడించారు.

# మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ మనవడి పెళ్లి కెసిఆర్‌కు ఆహ్వాన శుభలేఖ



కూకట్ పల్లి మార్చి 1 నీలగిరి వార్త

మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ మనవడి పెళ్లి ఆహ్వాన పత్రికను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పెళ్లికి కుటుంబ సమేతంగా హాజరు కావాలి అని మాజీ హెూంమంత్రి కేసీఆర్ నీ కోరగా కెసిఆర్ మాట్లాడుతూ తప్పకుండా కుటుంబ సమేతంగా పెళ్లికి హాజరవుతానని హామీ ఇచ్చారు. శుభలేఖ ఇచ్చే సమయంలో కెసిఆర్ తో పాటు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా అక్కడే ఉన్నారు.

# మాదిగ అమరుల త్యాగాలను కీర్తిస్తూ, జాతి ఉద్యమంలో స్ఫూర్తినింపాలి

### వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి : అర్షం స్వామి మాదిగ



కూకట్ పల్లి మార్చి1 నీలగిరి వార్త

ఏ, బీ, సీ, డి, వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా నాయకులు అర్షం స్వామి డిమాండ్ చేశారు.శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు..అమరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎస్సీల ఏబిసిడిల వర్గీకరణ సాధించడం జరిగిందని అన్నారు. ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కక్కెర్ల రాధిక రాజు, మాజీ ఎంపిటిసి సభ్యుడు అర్షం వరుణ్ గాంధీ , ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్, ఉపాధ్యక్షుడు మాదాసి పైడి, మండల మాజీ అధ్యక్షుడు మంద రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, అర్షం మొగిలి, స్వామి, రాజేందర్, బిక్షపతి, రాజ్ కుమార్, కుమారస్వామి, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు..

# నమస్తే శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో 7 వ రోజు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



'నమస్తే శేరిలింగంపల్లి ' మన శేరిలింగంపల్లి మన బాధ్యత అనే ,7వ రోజు కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ డివిజన్ హుడా కాలనీ నందు ఎం ఎం టి స్ సర్వీస్ రోడ్డును సందర్శించడం జరిగింది అధ్వాన్నంగా ఉన్న చెత్త,చెదారం మరియు జంతు కళేబరాలతో ఏంతో దుర్వాసనతో ప్రజల రాకపోకలకు చాలా దయనీయమైన పరిస్థితి నెలకొంది మరియు ఈ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు చనిపోయిన జంతు వ్యర్థాలతో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు, అదే విధంగా కాలనీ వాసులకు అవసరమైన పార్క్ ఎంతో కాలంగా మురికి కూపంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు, సరియైన నిర్వహణ లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు, ఈ సమస్యను పరిష్కరించడానికి జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. అదేవిధంగా ఎం ఎం టిఎస్ స్టేషన్ నందు ఇబ్బడిముబ్బడిగా కేటాయించిన పార్కింగ్ వలన ప్రయాణికులు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది ప్రతిరోజు ఒక నిత్య కృత్యంగా మారుడం వలన నిత్యం ప్రయాణాలు సాగించే వారికి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని స్థానిక స్టేషన్ అధికారులకు తెలియచేసి పార్కింగ్ నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రదాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాసరావు, హఫీజ్పేట డివిజన్ ప్రదాన కార్యదర్శి నిరంజన్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, ఐటి వింగ్ సరోజ్రప్రదీప్, రాహుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల వసూలు వేగవంతం




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు కై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ ఆర్ వొ కళ్యాణి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 18 మంది బిల్ కలెక్టర్ లు, ఆర్ ఐలతో కలిసి ప్రతి రోజు వార్డులలో ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. మొత్తం 16 కోట్ల రూపాయల బకాయిలలో ఇప్పటివరకు 9 కోట్ల 70 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు చెప్పారు. ఇంకా 6 కోట్ల 30 లక్షల రూపాయలు వసూలు కొరకు జప్తు వాహనంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ప్రజలు వెంటనే తమతమ ఇంటి పన్నులను చెల్లించాలని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్.



కూకట్ పల్లి మార్చి 1 నీలగిరి వార్త

పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో నడికూడ మండలంలోని పులిగిల్ల, రాయపర్తి గ్రామలలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళు రమేష్ , మారెం దేవేందర్ రెడ్డి . అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు తీరును,బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు తీరును,ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి ప్రజలలోకి తీసుకువెళ్లి వివరించడం జరిగింది. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అలాంటి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఐకమత్యంగా మనం దరం కృషి చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందు పట్ల రాజిరెడ్డి ,నడి కూడా మండల సమన్వయ కమిటీ సభ్యులు. చాడ తిరుపతిరెడ్డి. మల్లారెడ్డి. పాడి కల్పన దేవి. పెద్దబోయిన రవీందర్. ఈర్ల చిన్ని. భాస్కరరావు. గోల్కొండ సదానందం. తిరుపతి రెడ్డి. భోగం కమల. బుల్ల బిక్షపతి. కోడపక కరుణాకర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు యూత్ నాయకులు. పాల్గొనడం జరిగింది.

# శిల్పకళా వేదికగా అంగరంగ వైభవంగా జరిగిన సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ సంబురాలు

### అలరించిన సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక నృత్య, కళా ప్రదర్శనలు.




శేరిలింగం పల్లి నీలగిరివార్త

అతి తక్కువ ఫీజులతో, అన్ని తరగతుల కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తూ, దినదినాభివృద్ధి చెందుతూ, అందరి మన్ననలు పొందుతూ, చుట్టూ ప్రక్కల మంచి స్కూల్స్‌గా పేరు గాంచిన సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నేడు 14వ వార్షికోత్సవ సంబురాలు జరుపుకుంది. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకలకు మాదాపూర్ లోని శిల్పకళా ఆడిటోరియం వేదికగా మారింది. ఈ వేడుకలకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , సెంట్రల్ సంగీత్ నాటక్ అకాడమీ అవార్డి చైర్ పర్సన్, ప్రొఫెసర్ అలేఖ్య పంజాల ', కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , స్థానిక నాయకులు, ప్రముఖులు విచ్చేసారు. ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ విచ్చేసిన ప్రముఖులకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువాతో సన్మాంచి, మెమొంటోతో సత్కరించారు. అనంతరం సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక, నృత్య, కళా ప్రదర్శనలు విచ్చేసిన అహుతులను, ప్రముఖులను, నాయకులను, తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ఈ 14 సంవత్సరాలలో సాధించిన విజయ ప్రస్థానాలను కొనియాడారు. విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చెయ్యకుండా, వారికీ అర్ధం అయ్యేట్టుగా విద్య భోధన చెయ్యటంలో సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నూతన ఒరవడిని సృష్టించిందని అన్నారు. నేటి రోజులలో అతి తక్కువ ఫీజులతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిచటం అంటే కత్తి మీద సామేనని అన్నారు. కానీ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ విద్యా విధానంలోను, స్కూల్ ఫీజుల విషయంలోను, చరిత్ర సృష్టించిరాని అన్నారు. ముఖ్యంగా అన్ని తరగతి కుటుంబాలకు అందుబాటులో విద్యను అందించాలని, ఎవరికి సాధ్యం కానీ అతి తక్కువ ఫీజులతో, ఉన్నత విద్యను అభ్యసించిన సిబ్బందితో ఈ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నడపటం చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుందని అన్నారు. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని విచ్చేసిన పెద్దలు ఆకాంక్షించారు.

సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకల్లో సీనియర్ నాయకులు పేరుక రమేష్ పటేల్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, శ్రీనివాస్ చౌదరి, మంగళరావు తిరుపతి, బుడుగు తిరుపతి రెడ్డి, చింతల రాజు యాదవ్, పలువురు ప్రముఖులు, దాదాపుగా 15 వందల మంది విద్యార్థిని,విద్యార్థులు,వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి భారత్ స్వచ్ఛందసంస్థల ఐక్యవేదిక విజ్ఞప్తి

### ప్రతి రాష్ట్రంలోనూ స్వచ్ఛందసంస్థలకు కార్పోరేషన్ ఏర్పాటు చెయ్యాలి. భారత స్వచ్చింద సంస్థల ఐక్య వేదిక పౌండర్ %డ% జాతీయ అధ్యక్షులు కె. చక్రవర్తి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రతి రాష్ట్రంలోనూ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సంస్థల కొరకు ఒక ప్రత్యేకమైనటువంటి కార్పోరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా కొన్ని నిధులను కేటాయించి రాష్ట్ర ప్రభుత్వాలచే రిజిస్ట్రేషన్ కాబడిన స్వచ్ఛంద సంస్థల సమాజ సేవకులకు అనారోగరీత్యా మరియు యాక్సిడెంట్ పరంగా, సాధారణ మరణము మరణ రీత్యా ,చనిపోయినటువంటి ప్రతి ఎన్జీవో సభ్యునికి చేదోడువాదోడుగా ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించే విధంగా చెయ్యాలని భారత్ స్వచ్ఛంద సంస్థల ఎక్క వేదిక నిర్ణయించింది. సమాజ సేవ చేస్తూ వృద్ధాప్యరీత్య పేదరికంతో జీవిస్తున్న ప్రతి సమాజసేవకునికి వారి జీవనానికి సరిపాడు ప్రత్యేక పెన్షన్ కల్పించాలని ,వారి జీవనాభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉన్నటువంటి నిధుల ద్వారా వారికి ఆర్థిక సాయం అందజేయాలి అలాగే రుణ సదుపాయాలు కూడా కల్పించాలి మరియు వారి పిల్లల చదువులకు రాయితీ కల్పించాలని తెలిపింది.

గత దశాబ్దాలకొద్దీ గవర్నమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడి ఉండి సమాజంలో సమాజ శ్రేయస్సుకోసం నిరంతరము కృషి చేస్తున్నటువంటి సమాజ సేవకులకు తప్పనిసరిగా పైన పేర్కొన్న విధంగా మా యొక్క డిమాండ్లను గమనించి గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఒక న్యాయపరమైనటువంటి కమిటీని ఏర్పాటు చేసి మరి సమాజ సేవకులకు చేయుత ఇస్తారని వారి సేవలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణంలో తీసుకొని వారికి తగినటువంటి న్యాయం చేకూరుస్తారని రాబోయే పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తి చట్టపరంగా రూపకల్పన చేస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ భారత్ స్వచ్ఛంద సంస్థ ఐక్యవేదిక జైహింద్ చేస్తుంది.

స్వచ్ఛంద సంస్థలకు సపోర్ట్ చేస్తూ అండగా నిలవడమే ముఖ్యలక్ష్యంగా పెట్టుకొని.. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించి, తదుపరి ఇతర రాష్ట్రాలలో కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు..

# అదనపు తరగతి గదులు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 78.00 డెబ్బై ఎనిమిది లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన అదనపు తరగతి గదులను మండల విద్యాధికారి వెంకటయ్య కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవంచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడిగాంధీ .

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ లిం గంపల్లి లోని ప్రభుత్వ పాఠశాల లో మౌళికవసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, తరగతి గదుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నేడు అందుబాటులోకి తీసుకు వచ్చామని, అధునాతన సకల హంగులతో, కొత్త సొగసును సంత ˘రించుకుంటున్నాయి. చూడముచ్చటైన తరగతి గదులుక్లాస్‌రూంలో డ్యూయల్ డెస్కులు.. విద్యుత్తు వెలుగులు.. పరిశుభ్రమైన టాయిలెట్లు.. స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంక్‌లు.. వంటగదులు.. భోజనశాలలు.. వాకింగ్ ట్రాక్‌లు.. చుట్టూ ప్రహరీలు.. ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవ సరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని పంచిపెడుతున్నాయి. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను అందిస్తున్నాయి. నేడు ప్రభుత్వ పాఠశాలు అసలు సిసలు సరస్వతీ నిలయాలుగా రూపుదిద్దుకుంటున్నాయి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేశారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాల వసతుల తో ప్రయివేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు అని .ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపిం చడమే ధ్యేయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెుచేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కలిపించడం జరిగినదిఅని, మిగతా పాఠశాలలను దశల వారిగా పూర్తి చేసి శేరిలింగంపల్లిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దు తామని పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలియచేశారు.

**ప్రారంభోత్సవం చేసిన కార్యక్రమాల వివరాలు:**

1. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 78.00 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టిన అదనపు తరగతి గదులను ప్రారంభించడం జరిగినది పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రాంకుమార్, డి ఈ కలిముద్దీన్, ఐ ఏ ఈ శ్యామ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత స్థానాలను పొందవచ్చు



మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

### మల్కాజిగిరి తహసిల్దార్ సీతారాం

చదువుతూనే ఉన్నత స్థానాలను పొందవచ్చని, ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలలో ఉండాలని పదవ తరగతి విద్యార్థులకు మల్కాజిగిరి తహసిల్దార్ సీతారాం తెలిపారు. సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను శనివారం వినాయక్ నగర్ మూడు గుల్ల వద్ద గల ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి తహసిల్దార్ సీతారాం, అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్,డైరెక్టర్స్ సీనియర్ జర్నలిస్టు మనోహర్ లక్ష్మణ్ విజయ్ తదితరులు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ తో కలిసి విద్యార్థులకు ప్యాడ్లను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలలో ఉండాలని అప్పుడే తల్లిదండ్రులకు కానీ చదువుకున్న పాఠశాలకు, వారు నివాసముంటున్న ప్రాంతానికి మంచి పేరును తీసుకొచ్చిన వారు అవుతారన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో పరీక్షలను మంచిగా వ్రాసి రాబోయే రోజులలో ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థానాలలో ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ విసి స్పోర్ట్స్ జోన్ బాక్స్ క్రికెట్ ప్రారంభం

నీలగిరి వార్త, సూర్యాపేట:-





సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రక్కన చల్లా దిలీప్ రెడ్డి, మహేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ విసి స్పోర్ట్స్ జోన్ ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, పిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉన్నతమైన ఉద్యోగం చేసుకుంటూ వ్యాపారంలోకి అడుగుపెట్టడం శుభపరిణామని అన్నారు. క్రికెట్ కు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఎంతో క్రేజ్ ఉందన్నారు. యువతలో క్రికెట్ ను ప్రోత్సహించేందుకు హైద్రాబాద్ నగరం స్థాయిలో సూర్యాపేట లో బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మారుతోన్న కాలంతో పాటు జీవన విధానంలోనూ మార్పులు వస్తున్నాయని, ఒకప్పుడు క్రికెట్ ఆడుకోవాలంటే పెద్ద పెద్ద గ్రౌండ్స్ అందుబాటులో ఉండేవని, కానీ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పెరిగిపోవడమే ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా వెంచర్స్ చేయడంతో క్రికెట్ ఆడుకోవడానికి స్థలం కూడా లేకుండా పోయిందని అన్నారు. మరీ ముఖ్యంగా పట్టణాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుందని, ప్రస్తుతం పట్టణాల్లో బాక్స్ క్రికెట్ ట్రెండ్ పెరుగుతోందని, రాత్రి పూట కూడా క్రికెట్ ఆడుకునే వెసులుబాటుతో ఈ బాక్స్ క్రికెట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నలంద కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఉన్నత చదువులకు ఇంటర్మీడియట్ తొలిమెట్టు అని కళాశాల ప్రిన్సిపాల్ సంగ్రామ్ నాయక్ అన్నారు. అనంతరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పనిలోనూ ప్రయత్నం లోకం లేకుండా పట్టుదలతో ముందుకు నడిస్తే విజయం తానుగా సొంతమవుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు విద్యాపరంగా ఆసక్తికరమైన అంశాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా కృషి చేయాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా జీవితాన్ని మలుచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావలసింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని వారి కోరికలకు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పైనుంచి ఉత్తేజంతో ముందుకు కొనసాగాలని తెలియజేశారు. కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భవితరాలకు పునాది వేస్తుందని ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనం గా ఉండాలని ఎటువంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి కేరింతలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భూమయ్య, రాజు, ఆదర్శ్, అనిత, రమిత, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మసానికి ఏర్పాట్లు

దేవరకొండ నీలగిరి వార్త




నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా దేవరకొండ ఈద్గా మక్కా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో మక్కా మస్జీద్ తో పాటు నగరంలోని ప్రధాన మస్జీద్ లలో ప్రత్యేక ప్రార్ధనల కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. శనివారం స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశం లో వారు మాట్లాడుతూ ఆకాశంలో నెల వంక కనిపించగానే సామూహిక ప్రార్ధనలు (తరావి నమాజ్ ) లు ప్రారంభంమౌతాయని, నెల రోజులపాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు (రోజా ) ఉంటారని తెలిపారు, నిత్యం సాయంత్రం ఇఫ్తార్ సమయంలో రోజా విరమణకు మక్కా మస్జీద్ లో ఖజ్జురాలు పండ్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిదంగా ప్రతి ఏడాది మాదిరిగా వితంతువులకు, (బేవా) అనాధలకు, (యతీమ్) వికలాంగులకు , (మాజూర్) ల కోసం పలువురు దాతల సహాయంతో రంజాన్ పండుగ ప్యాకేజి ఏర్పాటు చేస్తామని, దాదాపు 500 మంది కుటుంబాలకు ఈ యొక్క రంజాన్ ప్యాకేజీ అందించేందుకు కృషి చేస్తామన్నారు. పండుగ రోజు ఈద్గా వద్ద జరిగే ప్రత్యేక ప్రార్ధనలకు ఈద్గా లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో కమిటీ గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అలీ, సభ్యులు ఎస్ కె బురానొద్దీన్ , సయ్యద్ దస్తగిర్, సయ్యద్ జమిన్ అలీ, మహ్మద్ సలీమ్, మహ్మద్ ఖాజా మైనొద్దీన్, ఎండి షబ్బీర్, మహ్మద్ ముజీబ్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ జాఫర్, మహ్మద్ షకీల్, ఎండి షఫీ, సయ్యద్ బారి, మహ్మద్ షేబాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఉత్సవాలలో పాల్గొన్న శాసనసభ్యులు బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ మండలం ఉమ్మడి ముదిగొండ కమలాపూర్ గ్రామపంచాయతీలో ఉన్న వీరభద్ర స్వామి జాతరలో దేవరకొండఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ "సుఖ-శాంతులతో, అష్టైశ్వర్యాలతో" చల్లగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ మల్లేపల్లి జీవన్ రెడ్డి, తుమ్మల పల్లి లీల రవికాంత్ రెడ్డి, టి పి సి సి మెంబర్ డిస్టిక్ కన్వీనర్ నర్రబాలు మాజీ సర్పంచ్ లో నరియానాయక్ లక్ష్మణ్ నాయక్ శివయ్య నాయక్ మాజీ సర్పంచ్ సత్యం మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్ కేసియా నాయక్ కోర్ర శంకర్ నాయక్, ముడిగే మల్లేష్ యాదవ్ ,చరణ్, వడ్డేపల్లి ప్రభాకర్ రెడ్డి, అనుపాటి లక్మయ్య, కోటియా నాయక్, మలిపెద్ది లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



మద్దిరాల నీలగిరి వార్త మే 2

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తా లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాములో ఎస్సీ వర్గీకరణ పై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశాస్తు ఖాళీ తీవ్ర గాయాలతో మార్చి 1వ తేదీన మరణించడం జరిగినదని తెలిపారు వారి ఆశయ సాధనకై తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సామాజిక వెనుకబాటు తనం జనాభా నిష్పత్తి ప్రకారం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చట్టం చేసి వెంటనే రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఎస్సీ వర్గీకరణ సాధనే అమరవీరులకు ఇచ్చే నిజమైన ఘన నివాళి అని ఆయన అన్నారు ఎస్సీ వర్గీకరణ విజయాన్ని త్యాగధనులైన మాదిగ అమరవీరులకు ఉద్యమకారులకు అంకితం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూతనకల్ మండల అధ్యక్షులు గంగాధర్ లక్ష్మీకాంత్ మాదిగ ఇన్చార్జి కొడిశాల లింగయ్య మాదిగ సుద్దాల సోమయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 01

మునగాల:గౌరవపద్మశ్రీమందకృష్ణ మాదిగఆదేశాలమేరకు మునగాల మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ అధ్యక్షతన అమరవీరులదినోత్సవం ఘనంగా నిర్వహించడంజరిగింది,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ %ు% ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శులు కొత్తపల్లి అంజయ్యమాదిగ,పాతకోట్ల నాగరాజుమాదిగ,లుపాల్గొని అమరవీరుల చిత్ర పటాలకు ఘనంగా నివాళులు అర్పించారు,అనంతరం వారు మాట్లాడుతూ గౌ, శ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం ద్వారా %ాజ% వర్గీకరణ కోసంగత ప్రభుత్వాలను ముచ్చెమటలు పట్టించారు, %ాజ% వర్గీకరణ కోసం అనేక మంది ప్రాణ త్యాగంచేశారు,వారిత్యాగాల ఫలితమే ఈరోజు %ాజ% వర్గీకరణ కోసం చట్టం రాబోతుంది,వారి త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగానివాళులుఅర్పించారు, ఈకార్యక్రమంలో ఎం.ఎస్. పి. మునగాల మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీమండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు,బరాఖాత్ గూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, సీతానగరం గ్రామశాఖఅధ్యక్షులు పుల్లూరి వెంకటేశ్వర్లు, ఆకుపాముల గ్రామశాఖఅధ్యక్షులు తాళ్లపాక వీరబాబు,రేపాల గ్రామశాఖఅధ్యక్షులు మేరీగ వెంకటేశ్వర్లు,గంట బాబు, లంజపల్లి వినయ్ కుమార్,సిర్రా గణేష్,దావీదు,వివిధగ్రామాల అధ్యక్షులు తదితరులుపాల్గొని మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు,

## లయన్స్ క్లబ్ సేవలను ప్రభుత్వ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలి

### పాఠశాలకు మొబైల్ మైక్ సెట్ అందజేత
### స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రభుత్వ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలి



దేవరకొండ నీలగిరి వార్త

స్వచ్ఛంద సంస్థల సేవలను గ్రామీణ ప్రాంత పాఠశాలలు అందిపుచ్చుకొని పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని దేవరకొండ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. డిండి చెరుకుపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కు లయన్ నారాయణ సింగ్ ఆర్థిక సహాయంతో ఐదువేల రూపాయల విలువగల మొబైల్ మైక్ సెట్ ను శనివారం అందించారు. ఈ సందర్భంగా దాతను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అభినందించి మాట్లాడుతూ తమ లయన్స్ క్లబ్ సభ్యుల జన్మదిన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద విద్యార్థులకు సహాయ సహకారాల కోసం ముందుకు వస్తున్నారని తెలిపారు. నారాయణ సింగ్ ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొనసాగి నేడు పాఠశాల విద్యార్థుల కోసం మొబైల్ మైకు బహుకరించడం గొప్ప విషయం అని, ఆయన ఎక్కడ పని చేసినా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలతో మమేకమై తనదైన తరహాలో పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసేటు వంటి గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఇలాంటి వ్యక్తులు లయన్స్ క్లబ్ లాంటి సంస్థల్లో పనిచేయడం తమ అదృష్టమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎంఈఓ గోప్య నాయక్, నల్ల మాద నారాయణరెడ్డి, డాక్టర్ పిజే సాంసన్ లకుమారపు మల్లయ్య, ఉపాధ్యాయుడు నారాయణ సింగ్, ముడి అంజయ్య పాల్గొన్నారు.

## ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి హెూం మంత్రి గవర్నర్ కలెక్టర్ డీఈఓ ఎంఈఓ హెచ్ఎం కరస్పాండెంట్ ఎంపీ ఎమ్మెల్యే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చిన్నారులు ఒకరోజు ఉపాధ్యాయులుగా చక్కటి వేషాధారణతో పాఠశాలలో సందడి చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీనిత, ఉపముఖ్యమంత్రిగా హర్షవర్ధన్, హెూం శాఖ మంత్రి గా ఎం సోనీ, ఆరోగ్యశాఖ మంత్రిగా అఫిఫాఎరం, గవర్నర్గా అక్షిత , కలెక్టర్గా చైత్ర, విద్యాశాఖ మంత్రిగా, హిందూ వర్షిని, జాయిన్ జాయింట్ కలెక్టర్ గా సమేహ హెచ్ఎంగా శ్రీ నేత్ర, ఎమ్మెల్యేగా యుస్ర, ఎంపీగా సైఫుల్లా, డీఈవోగా ఫరియా, ఎంఈఓ గా అంకిత, ఆర్డిఓ గా నరేంద్ర మోడీ, వైస్ ప్రిన్సిపాల్ గా శాన్వి నాయుడు , వ్యవహరించగా అత్యంతం పాఠశాలలో సందడి చేశారు . ప్రాథమిక పాఠశాల నుండి కలెక్టర్గా జి. చైత్ర, హెచ్ఎం గా అలీనా ఆనం, వైస్ ప్రిన్సిపాల్ గా నిదేశ్ , ఎంఈఓ గా వంశీ, లు పాఠశాలలో వివిధ హెూదాల్లో పాఠశాలకు హాజరై విద్యార్థులను తీర్చిదిద్దడం కోసం శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్ ,లింగం, కృష్ణమూర్తి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిది

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవి
### వేడి పాపన్న పిలుపుమేరకు
### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా
### అమరవీరులకు నివాళులు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పడిదల రవి మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూల మాలలు వేసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులారా అందుకోండి ఉద్యమ జోహార్లు అని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల సాధనకై 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా, ఎంతో మంది అమరులైనారని స్మరించుకుంటూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని 2000 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల 22 వేల ఉద్యోగాలు మాదిగలకు ఎస్సీ ఉపకులాలకు దక్కాయని అన్నారు. దీనిని ఓర్వలేని కొందరు స్వార్ధపరులు సాంకేతిక కారణాలను సాకుగా చూపి సుప్రీంకోర్టును ఆశ్రయించారని విమర్శించారు. 3 దశాబ్దాల వర్గీకరణ పోరాట ఫలితంగా ఎస్సీలకు త్వరలోనే మాదిగలకు వర్గీకరణ ఫలాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, చింత సైదులు, ఏర్పుల అమ్మయ్య, పడిదల ఈదయ్య, నాగరాజు, కత్తుల లక్ష్మణ్, కొండేటి ఏసు, ఏర్పుల వీరయ్య, గోగుల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో హలీమ్ సెంటర్ ఏర్పాటు చేయడం హర్షణీయం

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి
### పిఎస్ ఆర్ సెంటర్ లో ది అరేబియన్ హలీమ్ అండ్ హరీస్ సెంటర్ ప్రారంభం




నీలగిరి వార్త, సూర్యాపేట:-

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ అనగానే ప్రతి ఒక్కరికి నోరూరించే హలీమ్ సెంటర్ గుర్తుకు వస్తుందని, పిఎస్ ఆర్ సెంటర్ లో అరేబియన్ హలీమ్ సెంటర్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని పిఎస్ ఆర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ది అరేబియన్ హలీమ్ అండ్ హరీస్ సెంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఉపావాస దీక్షలో వుండే ముస్లిం సోదరులు, మరియు హిందువులు హలీమ్ సెంటర్ కు వచ్చి రుచికరమైన హలీమ్ మరియు హరీష్ లను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ లు బైరు శైలేందర్, పోలగాని బాలు గౌడ్, వేములకొండ పద్మ, జహీర్, నాగుల వాసు,పందిరి మల్లేష్, ఆలేటి మాణిక్యం, మాద నవీన్, చింత వెంకన్న, గద్దల శిరీష, బొజ్జ సంజయ్, నిర్వహకులు షేక్ గౌస్, సయ్యద్ మియాజుద్దిన్, మెహనాజ్, జాని, రఫి, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం



నాంపల్లి నీలగిరి వార్త మార్చి,01:

మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బుసిపాక నరేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జిల్లా సీనియర్ నాయకులు బుసిపాక ఏడుకొండలు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఉద్యమం కోసం అమరులైన మాదిగలను స్మరించుకుంటూ. అమరవీరుల ఆశయాలను సాధిస్తామని గుర్తు చేసుకుంటూ, వారు చేసిన త్యాగాలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ సలహాదారుడు బూసిపాక లక్ష్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సాంస్కృతిక కళాకారుడు బుషిపాక ప్రసాద్ మాదిగ, మండల నాయకులు రాములు, నరసింహ, యాదయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:

స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజున ఘనంగా సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ వివిధ హెూదా లలో పాఠశాలని సందర్శించడం జరిగింది. ఎంఎల్ఏ, సీఎం, వివిధ హెూదాలో విద్యార్థులు స్థానిక చౌరస్తానందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా పాఠశాలకు బయలుదేరి నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారు అనేటటువంటి భావన పిల్లల్లో కలగచేయుటకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు తల్లి దండ్రులు ఉపాధ్యాయ పై గౌరవ మర్యాదలు తగ్గిపోతున్నాయి. అలా కాకుండా విద్యార్థులకు అవగాహన కలిగించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు సంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏ రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు రాణి, ప్రసాద్, దుర్గా శంకర్, రాజు, రేఖ, శశిరేఖ, సఫియా, మమత, షమీన, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం రోజున దేవాలయానికి నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్ శర్మ ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా మన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి పులిహెూర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పూజారులు అలహరి నరసింహాచార్యులు. ముదుంబై అన్వేష్. ఆలయ ఈవో టీవీ చలపతి. భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలో బి ఎన్ఆర్ కాలనీలో గత ఐదు సంవత్సరాలు గా మాదన్న కృష్ణ అలియాస్ వేణుగోపాల్ రెడ్డి అని ఒక వ్యక్తి కిరాయికి ఉంటూ తను ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగినని ముడావత్ స్వాతి , షేక్ తబ్రీజ్లను నమ్మించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని ఒకరి వద్ద నుండి 14 లక్షలు మరొకరి వద్ద నుండి 12 లక్షలు తీసుకొని దేవరకొండ నుండి ఎలాంటి ఉద్యోగాలు ఇప్పించకుండా తప్పించుకుని వెళ్లిపోయాడు. దేవరకొండ సీఐ నరసింహులు శనివారం తెలిపారు. ఫిర్యాదు రాలైన స్వాతి, తబ్రీజ్ల ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టడం జరిగింది జరిగిందని సీఐ తెలిపారు.

## అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మునగాల, ప్రతినిధి పాతకోట్ల నాగరాజు మార్చి 01




మునగాల: మండల పరిధిలోని కలకోవగ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,హాజరై వారు మాట్లాడుతూ,ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణకొరకుతమప్రాణాలను ప్రాణంగా పెట్టి అమరులైన మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించిపుష్పాంజలు ఘటించారు, గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం ద్వారా ఎస్సీ వర్గీకరణ కోసం అనేక ప్రభుత్వాలపై ఎన్నో యుద్ధాలుచేసి వర్గీకరణను సాధించారు, అనేకమంది మాదిగ అమరవీరులప్రాణత్యాగమే ఈరోజు ఎస్సీ వర్గీకరణ కోసంచట్టం రాబోతున్నది వారిత్యాగాలను స్మరించుకుంటూ ప్రతిఒక్కరూ ఘనమైననివాళులర్పించాల్సినటు వంటి, అవసరంఎంతైనాఉందని,ఈ సందర్భంగావారు కోరారు,వర్గీకరణ కోసం, అమరులైన మాదిగ అమరవీరులత్యాగం మరువలేనిదని ,వారిసేవలు వెలకట్టలేనివని,అన్నారు.ఈ కార్యక్రమంలో మునగలేటి వెంకటేష్, చిర్రా వివేక్, చిర్ర గణేష్, పాతకోట్ల లచ్చయ్య, పాతకోట్ల గోవర్ధన్, చిర్ర వంశి, కర్ణాకర్, ప్రభాస్, పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న సస్పెండ్ ను ఖండిస్తున్నాం.

**రెడ్లకు ఒక న్యాయం...బీసీలకు ఇంకో న్యాయమా?**

**రెడ్డి నాయకుల కుట్రతో బహుజన నాయకులకు అన్యాయం.**

**బీసీలంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాలి.**

**దళిత బహుజన ఉద్యమ నాయకుడు మాదాసి సురేష్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని దళిత బహుజన ఉద్యమ నాయకుడు మాదాసి సురేష్ ఖండించారు. శనివారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తిలో ఏర్పాటుచేసిన దళిత,బహుజన,ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నాయకులు దళిత,బీసీ నాయకులను చులకన భావంతో కుట్రలు చేస్తూ వారిని ఎదగనీయకుండా చేస్తున్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి,విమర్శించిన కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం...బహుజన నాయకులైన తీన్మార్ మల్లన్న,మోత్కుపల్లి నరసింహులు,అద్దంకి దయాకర్ లకు మరొక న్యాయమా?అని మండిపడ్డారు. మల్లన్నను సస్పెండ్ చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందని,ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ నాయకులు కళ్ళు తెరిచి తీన్మార్ మల్లన్న మార్గంలో పయనించి ఆయనకు అండగా నిలవాలని,రాజ్యాధికారం సాధించడానికి కృషి చేయాలని మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన,ప్రజాసంఘాల నాయకులు సిలువేరు ఆనందం,మాదాసి కుమారస్వామి,కొలిపాక రాజేందర్,జూపాక నరేందర్, మిరుపటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారు

**మార్చి 01 న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**



ముదిగొండ నీలగిరి వార్త మార్చి 1

ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, బొడ్డు అనిల్ మాదిగ, అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో ముఖ్యఅతిథిలుగా మండల ఇన్చార్జులు నూకల నాగేశ్వరరావు మాదిగ, లంజపల్లి బద్రం మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మాదిగ అమర వీరులారా జాతి త్యాగ ధనులారా మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు. మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ గారి సారధ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం.. భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం.. యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళులు అర్పిస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి. హెచ్ పి యస్ మండలం అధ్యక్షులు గుంజులూరి రాంబాబు, యం. యస్. పి. మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు ఎంద్రాతి నాగరాజు మాదిగ నారపొంగు కిరణ్ నారాపొంగు జాని అడపా నాగేంద్రబాబు కట్టకూరి రాంప్రసాద్ లంజపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్ ఆర్ ఆర్ సదస్సుకు మేయర్, కమిషనర్ బల్దియా అధికారులు

**రాజస్థాన్ లో నాలుగు రోజుల పాటు సదస్సు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజస్థాన్ రాజధాని పింక్ సిటీ జైపూర్ లో మార్చి 2- 5 వరకు జరుగనున్న 12 వ రీజినల్ ఆర్ ఆర్ ఆర్, సామాచార్ ఫోరమ్ జాతీయ సదస్సులో పాల్గొనేందుకు గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ అధికారులకు అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ రాష్ట్రంలో కేవలం వరంగల్ నగరానికి అవకాశం దక్కిన తరుణం లో మేయర్ కమిషనర్ తో పాటు సి ఏం హెచ్ ఓ హైదరాబాద్ నుంచి సీడీఎంఏ ఈ సదస్సులో పాల్గొనున్నారు. నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు జాతీయ సదస్సుకు హాజరు కావాలని సమాచారం అందిన నేపథ్యం జీ డబ్ల్యూ ఏం సి పరిధిలో గల 66 డివిజన్ ల వ్యాప్తం గా అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, చెత్త శుద్దీకరణ, స్వచ్ఛ వరంగల్ కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నట్లు అధికారులు తెలిపారు.

# సినీ గాయకుడు కాసర్ల శ్యామును సన్మానించిన లయన్స్ క్లబ్




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

సినీ గాయకుడు కుర్రకారులను ఉర్రూతలూగించే ప్రముఖ సింగర్ " కాసర్ల శ్యామ్ ని"శనివారం ఘనంగా సన్మానించారు. మార్చ్ 6న న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ ఎన్ వై టి టి ఏ వెళ్తున్న తెలంగాణ సినీ గాయకుడు వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో %లాఅ% గందె నవీన్. %ఎ% గిరిధర్. ఆడేపు రవీందర్. రత్నాకర్. జనగం రాము. %లాఅ% వేణుగోపాల్. గోపి, లయన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు ఏ. ఎస్పీ ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని. త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయి కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్,ఏ. ఎస్పీ చేతన్, మనన్ భట్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పుష్పాభిషేకం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన భారత ప్రధాని నరేంద్రమోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నిర్వహించిన పుష్పాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ సందర్భంగా వారు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియాజెస్తూ గత ప్రభుత్వాలు వరంగల్ జిల్లాకు విమానాశ్రయాన్ని మంజూరు చేయడంలో విఫలమైందని, కానీ దేశ ప్రగతికి,అభివృద్ధికి అందులో తెలంగాణ అభివృద్ధికి కంకణ బద్దులై ఉన్నారనడానికి విమానాశ్రయ పూర్తి నిర్మాణ నిధులను నరేంద్ర మోడీ ప్రభుత్వం విడుదల చేయడం ఇందుకు నిదర్శనమని, ఈ విమానాశ్రయం ఏర్పాటు వల్ల తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రాంతం అని విధాలుగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాగే ఈ విమానాశ్రయం గతంలో వారు ప్రాతినిధ్యం వహించిన వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉండడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతంలో జరగబోయే అభివృద్ధి కేవలం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పుణ్యమే అని ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విమానాశ్రయం మంజూరు కోసం కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కుమార్ కి, పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు టీ రాజేశ్వరరావు వన్నాల శ్రీరాములు ,మార్తినేని ధర్మారావు , ఆరూరి రమేష్ ,కార్పొరేటర్లు జలగం అనితా , చాడ స్వాతి రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు , డాక్టర్ విజయచందర్ రెడ్డి గారు, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు గారు, కుసుమ సతీష్ గారు, రత్నం సతీష్ షా ,వరంగల్ హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గంటా రవికుమార్ ,కొలను సంతోష్ రెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్లాడి తిరుపతి రెడ్డి , బాకం హరిశంకర్ గారు,జిల్లా ఉపాధ్యక్షులు,కౌన్సిల్ సభ్యులు,మండల డివిజన్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ మార్చ్ 28న బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్

**రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్.**




హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ఏఐటియుసి పార్టీ కార్యాలయంలో శనివారం రోజున బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.. ఇట్టి మీటింగ్ కు హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జక్కరాజ్ గౌడ్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమనికి సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర భిక్షపతి మరియు రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్ ఇద్దరు విచ్చేసి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు అవుతున్నప్పటికీ బోర్డుకు పాలక మండలం నియమించకుండా కాలయాపన చేస్తూ వస్తుంది తక్షణమే గుర్తింపు కార్మిక సంఘాల నుండి సభ్యులతో బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని బోర్డుకు సిబ్బందితో పాటు కనెక్షన్స్ కొరకు స్పెషల్ టీమును ఏర్పాటు చేయాలని కార్మికులు నష్టపరిహారం అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆన్లైన్లో సభ్యుల నమోదు సభ్యత్వం పునరాగృతం అనుగుణంగా జాబితాన్ని నివారించాలని పైరవీకారుల ప్రమేయం లేకుండా చూడాలని ఈ సభ ముఖంగా తెలియజేశారు...

మార్చి 28న పార్లమెంటు ముందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా 3000 మందితో ఉంటుంది కావునప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టాలు నిబంధనలకు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకుని నిబంధనలు ఉన్నవి దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని సభ్యులు నమోదు సభ్యులను గుర్తించి కార్డులను సభ్యత రెగ్యులేషన్స్ ప్రమాదం నష్టపోయిన వారికి తో పాటు 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ వలస కార్మికులకు ఒకే రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాల్లో పనిచేసే వారికి దేశంలోనే ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డులు రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహారించుకోవాలని ఇండియా కార్పొరేషన్ వర్కర్స్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కార్మికులకు పిలుపునిచ్చారు..రాష్ట్రంలో గత ప్రభుత్వం 2018 సంక్షేమ బలేకుండా పాలకవర్గం లేకుండా కార్మిక శాఖ అధికారంతో నడుపుతూ సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్ళించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ మద్దెల ఎల్లేష్ , హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ జిల్లా నాయకులు సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, రాసపల్లి కుమార్, మాలో శంకర్ నాయక్ , సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, పూర్ణచందర్, కుడి స్వామి, బుర్ర సంపూర్ణ, అనిత ,సుజాత, కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర విజిలెన్స్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని రాష్ట్ర విజిలెన్స్ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ దంపతులు సందర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి పాటు తీర్థప్రద ప్రసాదాలు అందజేశారు.

# న్యూ లక్ష్మీపురం కేజీబీవీ ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



ముదిగొండ నీలగిరి వార్త మార్చి 1

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం చదువుతున్న ఇంటర్ విద్యార్థినులకు ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా కు చెందిన బానోత్ సుమన్,న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందినఎర్రగడ్డ శేషు మరియు న్యూ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్ లను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూరిబా కళాశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా కళాశాల ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను బహుకరింపజేసిన దాతలను కస్తూర్బా విద్యాలయ సిబ్బంది మరియు విద్యార్థినులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# నారాయణలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవవేడుకలు



హనుమకొండ నీలగిరి వార్త

జిల్లాలో నక్కల గుట్ట లో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా అకాడమీక్ ఫెయిర్ నిర్వహించినట్లు ప్రకటనలో తెలిపారు, కార్యక్రమని ఉద్దేశించి ప్రిన్సిపల్ వి అలేఖ్య మాట్లాడుతూ... సైన్స్ డే సందర్భంగా అకాడమీక్ ఫెయిర్ ఏర్పాటు చేశామన్నారు, ప్రతి విద్యార్థి లో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మక్త, వెలికి తీసి నూతన వొరవాడికి నాంది పాలికెందుకు దోహదపడుతుందన్నారు, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా డి జి ఎం రిజ్వానాఇమ్రాన్ హాజరై.. మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో సైన్స్ దాగి ఉందన్నారు, విద్యార్థులు చేసిన ప్రాజెక్టు లను ప్రత్యేకంగా పరిశీలించారు ఈ కార్యక్రమం లో ఆర్ ఐ శ్రీనివాస్, కో ఆర్డినెటర్స్ సాయికృష్ణ, శ్యామల,శిరీష, అకాడమీక్ డిన్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ అనూష, కరుణశ్రీ, ఎ ఓ ఎండి ఆదిల్, సీ ఓ అకాడమీక్ డిన్ సంపత్, దాదాపు 500 మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయబృందం విద్యార్థినివిద్యార్థులు ఉన్నారు.

# అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ జయప్రదం చేయండి

**ఆడపు రవీందర్ వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శనివారం వరంగల్ లోని పద్మశాలి సంఘం భవన్ చార్ బౌలిలో వరంగల్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడేపు రవీందర్ మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనంద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఇందులో భాగంగా అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ కులానికి సేవ చేద్దామనే ఆలోచన రావాలి - జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి డబ్బు ,చదువున్నా రాజకీయంగా లేరు - రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి మేయర్ గుండు సుధారాణి 17వ అఖిల భారత పద్మశాలి సంఘం,8 వ తెలంగాణ ప్రాంత మహాసభ సన్నాహక సమావేశం హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకులు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ నేను సైతం సమాజానికి, పద్మశాలి కులానికి సేవ చేద్దామనే ఆలోచన కు మన పద్మశాలి కులస్తులు రావాలని అప్పుడే మనకు మన కులానికి ప్రయోజనం చేకూరుతుందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి అన్నారు. ఈనెల 9న హైదరాబాదులోని నాంపల్లిలో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభను విజయవంతం చేసేందుకు జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉమ్మడి వరంగల్, హనుమకొండ జిల్లాల సన్నాహక సమావేశాన్ని నిర్వహించగా రాష్ట్ర నాయకులు గుండు ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం కొనసాగినది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు జాతీయ రాష్ట్ర నాయకులకు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ సుధారాణి మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని సీఎం రేవంత్ రెడ్డి చేశారని, కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ ధైర్యం ఎవరూ చేయలేరని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల బలం చాటాలని, పద్మశాలిలు ఐక్యంగా ఉంటూ సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ వరంగల్, కరీంనగర్ జిల్లాలే ప్రధాన భూమిక పోషించాయని గుర్తుకు చేశారు. సభ సక్సెస్ కోసం మనమంతా పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ మన పద్మశాలి కులస్తుల దగ్గర డబ్బు, చదువు, తెలివి ఉన్నప్పటికీ రాజకీయంగా రాణించడం లేదని రాజకీయంగా రాణిస్తూ కుల బలాన్ని చాటాలనే ఉద్దేశంతో ఈ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుండి పద్మశాలి కులస్తులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 250 బస్సులను ఏర్పాటు చేస్తున్నామని 25 వేల మందితో సభను నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని పద్మశాలి కులస్తులు సభ సక్సెస్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, తెలంగాణ ప్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, యువజన సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోరాండ్ల కృష్ణ ప్రసాద్, కందికట్ల ప్రశాంత్, కేదాశి వెంకటేశ్వర్లు, గడ్డం భాస్కర్ ,డిఎస్ మూర్తి, కుసుమ సతీష్, వంగ సూర్యనారాయణ, గడ్డం కేశవమూర్తి, పులికంటి రాజేందర్, సత్యనారాయణ, జిల్లా నాయకులు కుల బాంధవులు పాల్గొన్నారు.



